జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



రంగారెడ్డి | మంగళవారం 16 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 324 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516


శ్రీ పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు సూర్యోదయం సూర్యాస్తమయం 5.26 6.30 శుద్ధ పాడ్యమి ఉ. 6.42 వరకు తదుపరి విదియ తె.4.19 వరకు తదుపరి తదియ యోగం నక్షత్రం ఆరుద్ర రా. 7.27 వరకు తదుపరి పునర్వసు కరణం గండ ఉ. 7.31 వరకు తదుపరి వృద్ధి తె.4.31 వరకు తదుపరి ధృవం బవ ఉ. 6.42 వరకు తదుపరి భాలవ సా. 5.31 వరకు తదుపరి కౌలవ తె.4.19 వరకు తదుపరి తైతుల


Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఆరుట్లలో సరికొత్త విద్యా విప్లవానికి శ్రీకారం



సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 17న టిపిఎస్ ప్రారంభం.!

తల్లిదండ్రులంతా భాగస్వామ్యం కావాలన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి...

కలెక్టర్, సీపీ, విద్యాకమిషన్ చైర్మన్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలన...

సౌకర్యాల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం..

3

## వర్షాకాలానికి ఎంఎంసి సన్నద్ధతను

# పరిశీలించిన కమిషనర్







ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

వర్షం పడితే నీరు రోడ్డుపై నిలవద్దు

డీఆర్ఎఫ్, హైడ్రా సన్నద్ధతపై సమీక్ష

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

## అందరికీ సమాన విద్యా అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం





రాష్ట్రంలో 200 తెలంగాణ పబ్లిక్ పాఠశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం.

ప్రభుత్వ,ప్రైవేటు విద్యా వ్యవస్థలన్ని ధ్వంసం అయ్యాయి..

వాటి పూర్వ వైభోగం కోసమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు.

వెల్దాల్లో రూ.16కోట్లతో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను నిర్మాణం చేసి పేద ప్రజలకు అంకితం చేస్తాం..

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డా.చారగొండ వెంకటేశ్.

5

# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు



6


## మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

### మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.





### మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి

అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.

అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది

भारतीय रिज़र्व बैंक

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

# ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన విద్యాధికారి దూస రాములు







**బషీరాబాద్ జూన్ 15 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(ఎంపీపీ ఎస్) పాత ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో సోమవారం, ప్రీ ప్రైమరీ స్కూల్ ను మండల విద్యాధికారి దూసరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో ( అల్పాహారం) అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన వెంటనే పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు విద్యాభ్యాసంపై మరింతల దృష్టి సాదించేందుకు ఈ పథకం ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. అదేవిధంగా మండలానికి నాలుగు ప్రీ ప్రైమరీ స్కూలు మంజరై ప్రారంభమయ్యాయి అని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఉచిత దుస్తులు, ఉచిత పాట పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తాను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, బషీరాబాద్ గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ హీర్య నాయక్, అరుణాజ్యోతి, జిహెచ్ఎం విజయ, పాఠశాల



సిబ్బంది సాజిదా బేగంఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు శేషగిరి, సాదియా నౌసిన, మధుబాబు, అయేష సమీరా, అఫ్రిన్, సి అర్ పి దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు నిల్వ కాకుండా
# ముందస్తు చర్యల కోసం అధికారుల పర్యటన





**భారీ వరదల ముప్పు పాలిట పడకుండా శాశ్వత పరిష్కారంగా ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టును పూర్తి చేయాలి**

**మున్సిపల్ హైడ్రా అధికారులతో కలిసి సందర్శించిన తుంగతుర్తి రవి**

**ఉప్పల్,జూన్ 15,( ప్రజా జ్యోతి ):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి పీర్జాదిగూడ డివిజన్లలో భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించినప్పుడు నీరు నిల్వకుండా ఉండేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను పరిశీలించడానికి మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్తంగా పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ రహదారితో పాటు మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో గతంలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి, నీటి పారుదల పరిస్థితులను పరిశీలించారు. తుంగతుర్తి రవి అధికారులకు ఆయా ముంపు ప్రాంతాలను చూపించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వర్షాకాలంలో వరద నీరు వేగంగా వెళ్లిపోయేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అడ్డంకులను తొలగించడం, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అలాగే ఈ వరదలకు శాశ్వత పరిష్కారంగా నాచీణూ ప్రాజెక్టును నిర్మించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తే వరదలకు చెక్ పెట్టొచని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి, భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలోఏసీపీ మోహన్ కుమార్, సీఐ శంకరయ్య , ట్రాఫిక్ సీఐ రవీందర్ ,హైడ్రా అధికారి మోహన్ రావు మున్సిపల్ (ఈ ఈ )రమేష్ బాబు, (డి ఈ ) సాయినాథ్ గౌడ్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ ), వర్క్ ఇన్స్పెక్టర్ లు,మున్సిపల్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది, (డి ఆర్ ఎఫ్) డిజాస్టర్ రిస్క్యూ ఫోర్స్ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, అంజిరెడ్డి, బర్రె నాగరాజు సోమయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ





**ఉప్పల్, జూన్ 15,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విమెన్ ఎంపవర్మెంట్ -- హైదరాబాద్ టైలరింగ్ బ్యాచ్ -1 కంప్లీషన్ సెరెమోనీ ఉ సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైలరింగ్ శిక్షణను విజయవంతం గా పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధితో పాటు సమాజాభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అలాగే ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం రెండో బ్యాచ్ను ప్రారంభిస్తూ, ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడం లో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు స్వచ్ఛంద సంస్థలు కలిసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ప్రతినిధులు రమేశ్ , శిక్షణ పొందిన మహిళలు, స్థానిక నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్కంపల్లి గ్రామం సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతి

**యాలాల బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కావలి దస్తప్ప**



**యాలాల (జూన్ 15) ప్రజా జ్యోతి** స్వచ్ విద్యాలయ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అక్కంపల్లి గ్రామ ప్రజలు సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కావలి దస్తప్పతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అక్కంపల్లి గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ సరిగా అందకపోవడంతో రైతులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో అత్యవసర సమయాల్లో కూడా మొబైల్ సేవలు సక్రమంగా అందుబాటులో లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి నారాయణ రెడ్డి,గ్రామ పెద్దలు, రైతులు,యువకులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత ఎస్ఐ విఠల్





**బషీరాబాద్ జూన్ 15 ప్రజాజ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, ఎక్మాయి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి తన ట్రాక్టర్ ఏపీ 28 డి యు 5296 మరియు ట్రైలర్ టీఎస్ 34 టీబీ 8181లో ఎక్మాయి వాగు నుండి ఎక్మాయి గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. అదేవిధంగా, ఎక్మాయి గ్రామానికి చెందిన సిద్దిక్ మైముద్దిక్ తన ట్రాక్టర్ కే ఏ 32 టిఏ 5504 మరియు ట్రైలర్ ఏపీ 28ఎన్ 2516లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. సోమవారం రోజు ఉదయం, పేర్కంపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల శ్రీనివాస్ తన ట్రాక్టర్ టీఎస్ 34 టీబీ 4992 మరియు ట్రాలీ టీఎస్34 టీబి5002లో కుప్పన్కోట్ గ్రామానికి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ధారూర్, జూన్ 15( ప్రజా జ్యోతి):** విద్యుత్ లైన్ ల మరమత్తులలో భాగంగా మోమిన్ కాలాన్ సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ట్రాన్స్ కో ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం 09: 30 నుంచి 12:30 వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగునని విద్యుత్ వినియోగదారులు శాఖ సిబ్బందికి సహకరించగలరనీ పేర్కొన్నారు.

# దీప్తి శ్రీ నగర్లో రోడ్డు ఆక్రమణలపై జనం కోసం ప్రజావాణిలో ఫిర్యాదు

**– ప్రధాన కార్యదర్శి నాగం రాజశేఖర్ ప్రజావాణిలో ఫిర్యాదు**



**శేరిలింగంపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి):** హ్యుందాయ్ సర్వీసింగ్ సెంటర్ పక్కన ప్రధాన రహదారిని అక్రమంగా ఆక్రమించి ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ యార్డ్ను తక్షణమే తొలగించాలని ఆయన జిహెచ్ఎంసి మియాపూర్ ఉప కమిషనర్ కి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన దీప్తి శ్రీ నగర్ సీతారామయ్య మార్కెట్ యార్డ్ బోర్డును కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ మార్కెట్ వల్ల కాలనీ వాసులకు, వాహనదారులకు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు మరియు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాజశేఖర్ తెలిపారు. ప్రజా రహదారులను పరిరక్షించి, ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## భార్యతో విభేదాలు.. యువకుడి బలవన్మరణం



**బోయిన్‌పల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** కుటుంబ కలహాలు, పిల్లలను కలుసుకునేందుకు అవకాశం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ఘోరీనగర్‌కు చెందిన మహ్మద్ గయాజుద్దీన్ ఘోరీ (30)కు ముస్కాన్ ఫాతిమాతో వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు.గతంలో స్టేషనరీ దుకాణం నిర్వహించిన గయాజుద్దీన్, వ్యాపారంలో నష్టాలు రావడంతో దానిని మూసివేశాడు. అనంతరం భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో ముస్కాన్ ఫాతిమా తన పుట్టింటికి వెళ్లి నివాసం ఉంటూ ఉప్పుగూడ సీడీఈడబ్ల్యూ కౌన్సెలింగ్ కేంద్రంలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ నెల 13న కౌన్సెలింగ్‌కు హాజరైన గయాజుద్దీన్, భార్యతో తలెత్తిన వివాదాలు, పిల్లలను కలిసే అవకాశం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గయాజుద్దీన్ ఆత్మహత్యకు పాల్పడుతూ వీడియో చిత్రీకరించినట్లు, అందులో తన భార్యతో పాటు అత్తింటి వారిని తన మరణానికి బాధ్యులుగా పేర్కొన్నట్లు సమాచారం.అనంతరం ఉదయం 6.30 గంటల సమయంలో అతడి సోదరుడు మహ్మద్ రియాజుద్దీన్ ఘోరీ గదిలోకి వెళ్లగా, ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో గయాజుద్దీన్ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి సోదరుడు మహ్మద్ రియాజుద్దీన్ ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు బీఎన్ఎస్ఎస్ సెక్షన్-194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## ఇజ్జత్‌నగర్ లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

-- టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



**శేరిలింగంపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి):** ఇజ్జత్‌నగర్ కాలనీలో రోడ్డు నిర్మాణం పేరుతో ఉన్న రహదారిని పూర్తిగా పగలగొట్టి 20 రోజులు గడిచినా ఇప్పటి వరకు కొత్త రోడ్డు వేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ మండిపడ్డారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజల ఇబ్బందులను పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. రోడ్డు పగలగొట్టిన తర్వాత పనులను మధ్యలోనే వదిలేయడంతో కాలనీవాసులు నిత్యం దుమ్ము, ధూళి, గుంతలు, డ్రైనేజీ మెన్ వాల్స్ పగిలిపోవడంతో డ్రైనేజీ రోడ్డుపై పారుతుంది భరించలేని దుర్వాసనతో దోమలు ఈగలు బురదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఇంటి లోపలికి వెళ్లే పరిస్థితి లేక కనీసం 50 కుటుంబాలు రోడ్డు పాల్ అయ్యే పరిస్థితి ఏర్పడ్డది. అసలుకు అధికారులు ఉన్నారా మున్సిపల్ అధికారులు ఉన్నారా లేదా పాలకులు ఉన్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి ప్రమాదాలకు కారణమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టే పనుల్లో ఇలాంటి నిర్లక్ష్యం సహించరానిదని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,అధికారుల కార్యాలయాల ముట్టడి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తామని టి. రామకృష్ణ హెచ్చరించారు.

## రూబిక్స్ క్యూబ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మిరియాల ప్రీతమ్






**శేరిలింగంపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** చందానగర్‌లోని డివైన్ హోమ్స్ క్లబ్ హౌస్‌లో క్రెసెండో ఆర్ట్స్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రూబిక్స్ క్యూబ్ ఆన్‌లైన్ ఢ ఆఫ్‌లైన్ పోటీలకు సామాజిక సేవకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో సుమారు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ మేధస్సు, ఏకాగ్రత,వేగాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ... రూబిక్స్ క్యూబ్ వంటి పోటీలు విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యం, తార్కిక ఆలోచన, సహనం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.చదువుతో పాటు ఇలాంటి మేధోపరమైన కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీచర్ హిమజ ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా బహుమతులు, ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి,రాము, రజనీ,విజయలక్ష్మి, ఉదయ్,అరుణ పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు ముఖ్య అతిథి మిరియాల ప్రీతమ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, యువతలో ప్రతిభను వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# భారతి ఎయిర్టెల్ అఫ్రికా వాటా సమీకరణపై పెట్టుబడిదారుల మద్దతు

### విప్లవాత్మక పాలన ఆధారిత లావాదేవీపై పెట్టుబడిదారుల విశ్వాసానికి మద్దతు

**శేరిలింగంపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి):** భారతీ ఎయిర్టెల్ లిమిటెడ్ భారతీ ఎయిర్టెల్ లేదా కంపెనీ నేడు తన కీలక వ్యూహాత్మక అనుబంధ సంస్థ ఎయిర్టెల్ అఫ్రికా పిఎల్సి లోని వాటాని సమీకరించడానికి కొనసాగుతున్న లావాదేవి విద్యామాశమ వందశాతం వాటాదారుల నుండి ఆమోదం పొందినట్లు ప్రకటించింది.ఇది భారతదేశంలో అగ్రగామి కమ్యూనికేషన్ల ప్రొవైడర్ అయిన సంస్థ యొక్క అత్యున్నత స్థాయి కార్పొరేట్ పాలనను దృఢంగా సూచి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరుస్తుంది. లావాదేవీ భారతీ ఎయిర్టెల్ ఇక్విటీ షేర్లను ప్రచార రడియో సంస్థ అయిన ఇండియన్ కాంటినెంట్ ఇన్వెస్ట్మెంట్ లిమిటెడ్‌కు ప్రాతక్షరంగా ఇస్తుంది, మరియు ఇతరవైపు ప్లాట్‌ఫామ్ ఎయిర్టెల్ అఫ్రికా లోని 16.31% వాటా ఆ దానిమ్మలకు పద్ధతులు చేయబడుతుంది.ప్రతిపాదన పబ్లిక్ సంస్థాగత పెట్టుబడిదారుల నుండి విశేష మద్దతు పొందింది, దీనివలన వ్యూహాత్మక కారణం,దీర్ఘకాలిక విలువ సృష్టి సామర్థ్యంలో నమ్మకం ప్రతిబింబించబడుతుంది.లావాదేవీ కేశరహిత షేర్-స్వాప్ ఉన్నందువల్ల,సంస్థకు కొంత పెద్ద బ్లాక్‌ను పొందడానికి,అధిక వ్యాపార అవకాశాలతో ఉన్న ఆస్తిలో దాని ఆర్థిక ఆసక్తిని పెంచడానికి అవకాశం కల్పిస్తుంది,అదనపు బలం లేదా నగదు ప్రయాప్తము లేకుండా.ఇది గ్రూప్ యొక్క షేర్ల అధికరణాన్ని సాధారణరసది, పారదర్శకతను పెంపొందిస్తోంది, కార్పొరేట్ పాలన,మూలధన సామర్థ్యానికి మిశ్ర అవసరం ఏర్పడుతున్నది.భారతి ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు,చైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మాట్లాడుతూ..ఎయిర్టెల్ అఫ్రికా మా అభివృద్ధి వ్యూహానికి కేంద్ర భాగంగా ఉంది,మా సమన్వయ ఆదాయాలకు పెరుగుతున్న సహకారంతో గట్టి పనితీరును అలవాటు చేస్తుంది.ఈ సంస్థ ఎప్పుడూ అత్యున్నత కార్పొరేట్ పాలన,ఆర్థిక అనుశాసనం ప్రమాణాలతో పని చేస్తోంది,ఈ ఘనమైన మద్దతు పెట్టుబడిదారులు సంస్థలో ఉన్న నమ్మకాన్ని తిరిగి పవిత్రం చేస్తున్నది. ఇక్కడి ఆధారణంగా షేర్ స్వాప్ గా నిర్మాణం చేసిన, భారతదేశంలో అతిపెద్ద లావాదేవీ అతిరిక్త కార్యకలాపాలకు,భవిష్య పాత్య అభిరుచులకు మూలధన శక్తిని కాపాడుతుంది. ముందుకు చూస్తున్నప్పుడు, దీర్ఘకాల పెట్టుబడిదారుల విలువ సృష్టి కోసం అఫ్రికాలో విస్తృతమైన అవకాశాన్ని చూస్తున్నాం.ఈ లావాదేవీ అన్ని ఆవశ్యక్ నియంత్రిత ఆమోదాలను పొంది సాధనకరణకు నిముష్ట పడిన తర్వాత, భారతి ఎయిర్టెల్ యొక్క ఎఫెక్టివ్ వాటా అఫ్రికాలో దాదాపు 79% గా పెరుగుతుంది.

# ఆరుట్లలో సరికొత్త విద్యా విప్లవానికి శ్రీకారం

**ఇబ్రహీంపట్నం జూన్ 15 ప్రజాజ్యోతి:** ఈ నెల 17న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సరికొత్త విద్యావిప్లవానికి శ్రీకారం చుట్టేలా ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. బుధవారం ఆరుట్లకు చేరుకోనున్న సీఎం... మొదటగా టీపీఎస్ ను ప్రారంభించనున్నారు. అనంతరం, పాఠశాలను సందర్శిస్తారు. తర్వాత, అల్పాహార పథకాన్ని ప్రారంభించి, విద్యార్థులతో కలిసి, బ్రేక్ ఫాస్ట్ చేయనున్నారు. అక్కడి నుంచి ప్రాథమిక పాఠశాల భవనం సందర్శించి, అక్కడి సౌకర్యాలు, క్రీడాప్రాంగణం, కంప్యూటర్ ల్యాబ్, తదితర సౌకర్యాలు పరిశీలించనున్నారు. 11గంటల తర్వాత బహిరంగసభకు హాజరుకానున్నారు.

**అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి....**

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సీపీ తరుణ్ జోషీ, కలెక్టర్



నారాయణరెడ్డి, విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి కేపివి రాజుతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్, బహిరంగసభ వద్ద ఏర్పాట్లను పరిశీలించి, దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి పాఠశాలను సందర్శించి, సీఎం పర్యటనపై కలెక్టర్, సీపీ, ఇతర అధికారులకు, ఎమ్మెల్యే మల్ రెడ్డి, విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పలు సూచనలు చేశారు. జనసమీకరణ, సౌకర్యాలు, భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు.

**తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి: ఎమ్మెల్యే మల్ రెడ్డి...**

పదేళ్ల విధ్వంసం తర్వాత 60ఏళ్ల ఆకాంక్షలకనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ పునఃనిర్మాణం చేపట్టిందని, ఇందులో భాగంగా ఆరుట్ల నుంచి సరికొత్త విద్యావిప్లవానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నిన్నమొన్నటి వరకు ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూసిన వారే నేడు అడ్మిషన్ల కోసం వెంటబడే పరిస్థితి రావటమే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. సర్కార్ సంకల్పంలో తల్లిదండ్రులంతా భాగస్వాములై రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాజెక్టు ఇక్కడితో పూర్తికాలేదని.... విద్యార్థులందరికీ అత్యుత్తమ విద్యనందించేందుకు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా పాఠశాలలను ప్రభుత్వం నిర్మించనుందని ఆకునూరి మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక నాయకులు కార్యకర్తలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలానికి ఎంఎంసి సన్నద్ధత ను పరిశీలించిన కమిషనర్

**ఉప్పల్, జూన్ 15,(ప్రజాజ్యోతి):**

సోమవారం రోజున వర్షాకాల నేపథ్యంలో ఎంఎంసి పరిధిలోని బోడుప్పల్ శ్రీనివాస కాలనీ, ఉప్పల్ విజయపురి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సర్వే కాలనీ, డీఎస్ఎల్ అబాకస్ ఐటీ పార్క్, రామంతాపూర్ చర్చి కాలనీలో అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. మొదట బోడుప్పల్ లోని శ్రీనివాస కాలనీలో పర్యటించిన కమిషనర్ వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, వరద నీటి కాలువ వ్యవస్థ, డ్రైనేజీ కనెక్టివిటీని పరిశీలించారు. భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఆర్ఎఫ్ బృందం సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలను సమీక్షించి, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ఉప్పల్‌లోని విజయపురి కాలనీలో పర్యటించి వరద నీటి కాలువ, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు పూర్తి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. వెంకటేశ్వర కాలనీలో ప్రధాన రహదారి వెంట ఉన్న వరద నీటి కాలువ, నాలాల అనుసంధానాన్ని పరిశీలించిన కమిషనర్, వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నాలాలు, డ్రెయిన్లు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని సూచించారు. అదే ప్రాంతంలో హైడ్రా డీఆర్ఎఫ్ అత్యవసర స్పందన వాహనాన్ని పరిశీలించిన




కమిషనర్, విపత్తుల నిర్వహణలో ఉపయోగించే పరికరాలు, వాటి పనితీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. అన్ని పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే సర్వే కాలనీలో నాలాల అనుసంధానం, వరద నీటి కాలువ వ్యవస్థను పరిశీలించిన కమిషనర్, భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకాలు కలగకుండా నాలాలు, డ్రెయిన్లను నిరంతరం శుభ్రపరచాలని ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐడీఏ ఉప్పల్‌లోని డీఎస్ఎల్ అబాకస్ ఐటీ పార్క్ వద్ద నాలా నీరు రోడ్డుపైకి పొంగి రావడాన్ని గమనించిన కమిషనర్ సమస్యకు గల కారణాలను పరిశీలించారు. నాలా, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ వ్యవస్థల నిర్వహణను మెరుగుపరచి నీటి ప్రవాహం నిరాటంకంగా సాగేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రామంతాపూర్‌లోని చర్చి కాలనీ రోడ్డులో రహదారులు, ఫుట్‌పాత్‌ల పరిస్థితిని పరిశీలించిన కమిషనర్, పలు ప్రాంతాల్లో చెత్తను విచక్షణారహితంగా వేయడాన్ని గమనించారు. చెత్తను అక్రమంగా పారవేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఫుట్‌పాత్‌లు, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను ప్రతిరోజూ తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు.

## వర్షాకాల సన్నద్ధతపై సైబరాబాద్ సీపీ సమీక్ష

– సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్







**శేరిలింగంపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో నీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యలు, చెట్లు కూలిపోవడం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్ సోమవారం జూమ్ సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్ల పరిస్థితిని సమీక్షించారు.వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీ సూచించారు.వాతావరణ శాఖ వర్ష సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని, భారీ వర్షాలు కురిసే రోజుల్లో లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌వోలు అదనపు సిబ్బందిని మోహరించి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.సీఎంసీ అధికారులతో కలిసి నీటి ప్రవాహ దిశను గుర్తించి, నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చోట్ల చర్యలు చేపట్టి నీటి నిల్వలు తగ్గించాలని తెలిపారు. రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం,ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే కొనసాగుతున్న రోడ్డు పనులు, పూర్తయిన పనుల స్థితిగతులపై కూడా సమీక్ష నిర్వహించారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద విధుల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించాలని సూచించారు.ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు సీఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్,ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీపీ తెలిపారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ట్రాఫిక్ అదనపు డీసీపీ హనుమంతరావు,ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల పునరుద్ధరణకు డిమాండ్

## భూగర్భ జలాల పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులకు వినతి

**కత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజాజ్యోతి )**గతంలో తీసినటువంటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని, ఇంకుడు గుంతలు తీయకపోతే భవిష్యత్తులో 3 వేలఅడుగుల బోరువేసిన మూడు చుక్కల నీరు రావని తెలియజేయడం జరిగింది, మూత్రం పోస్తే మూసి ఉన్నది దాటి పోతుందని ఎక్కడ చూసినా సిసి రోడ్లు, కాలికి మట్టి పంటని పరిస్థితి, మున్సిపాలిటీగా ఉన్నప్పుడు వందలాది ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,అందులో భాగంగా సూరారం కాలనీ రామ్ లీలా మైదాన్ ఎదురుగా భారీ ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,వాటిపై మట్టి పోసినారు,వాటిని తొలగించండి ఇలాంటి ఇంకుడు గుంతలు సర్కిల్ పరిధిలో చాలా ఉన్నాయి వాటిని పరిశీలించి పునరుద్ధరించాలని జోనల్ కమిషనర్ విజ్ఞప్తి చేయడం జరిగింది,. ఇంకుడు గుంతలు లేని అపార్ట్మెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఒక్క చుక్క నీరు కూడా బయట రాకుండా అపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలి, వారికి మెట్రో వాటర్ కనెక్షన్ కట్ చేయాలని సూచించడం జరిగింది మరియు వారాంతపు సంతలలో ఫంక్షన్ హాల్లో హోటళ్లలో నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు మరియు ప్లాస్టిక్ తో తయారైన ఇస్తరాకులు, వాడకుండా ఫంక్షణాలకు నోటీసులు ఇవ్వాలని,గాజుల రామారశీసర్కిల్ కమిషనర్ కు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది, జోనల్ కమిషనర్, మరియు గాజుల రామారం,ఉప కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫంక్షన్ హాల్ వారికి నోటీసులు ఇస్తామని నాణ్యతలేని ప్లాస్టిక్, కవర్లు, ఇస్తరాలను నివారిస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎండి అఖిల్, భాషా భాయ్, అనీఫ్, విక్రమ్ రెడ్డి,తిరుమల కాలనీ అధ్యక్షులు కార్యదర్శి మొదలగువారు పాల్గొన్నారు,



# శివ శంకర మహామాయి దేవాలయంలో అధిక జేష్ఠ మాస అమావాస్య పూజలు





**ఉప్పల్,జూన్ 15,(ప్రజా జ్యోతి):** శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లోఅధిక జేష్ఠ మాస అమావాస్య సందర్భం గా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, శ్రీను, మధు, పవన్,చోల్లేటి ,శ్రీధర చారి పాలేర్ల గోపి,పాలకుర్ష శ్రీను, తీగ విట్టల్ రావు, శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మందుముల అంజిరెడ్డి మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహారెడ్డి అభిరామ్,గుమిడెల్లి నర్సింగ్ రావు, బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్,ముడుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహారావు కొత్తకొండ రమేష్,తురాయి దాస్ మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్ గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్, భాస్కర్ చారి,నవీన్ గౌడ్ రాజు సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్,సంతోష్ కుమార్ లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# జోధ్‌పూర్‌లో తెలంగాణ మహిళల సత్తా

## ఫెడరేషన్ కప్--2026 విజేతలుగా తెలంగాణ సీనియర్ మహిళల జట్టు

**కత్బుల్లాపూర్ జూన్15(ప్రజాజ్యోతి )** హైదరాబాద్, ప్రతినిధి: రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో నిర్వహించిన ఫెడరేషన్ కప్--2026 రోలర్ స్కేటింగ్ పోటీలలో తెలంగాణ సీనియర్ మహిళల జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. క్రీడాకారిణుల ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు సమన్వయంతో ఈ ఘన విజయం సాధ్యమైందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా జట్టులోని క్రీడాకారిణులు టంగుటూరి నందిత (కెప్టెన్), గదిరాజు అభిజ్ఞ గొల్లి, కళా వర్షిత, టంగుటూరి మోక్ష, శ్రీకృతి, ఆదిత్రి, దివిపల్ల ప్రథిక, తన్వీ ఠాకూర్లను అభినందించారు. జట్టు విజయానికి మార్గనిర్దేశం చేసిన కోచ్ లు శ్రీను , సత్యం లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి శిక్షణ, కృషి, అంకితభావమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. అలాగే రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్తో పాటు అన్ని అధికారుల సహకారం, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నిర్వహణ కమిటీ చైర్మన్ టంగుటూరి నాగరాజు మాట్లాడుతూ, “ఒక ఆట -- ఒక స్ఫూర్తి -- ఒక లక్ష్యం” అనే నినాదంతో క్రీడాకారులు ముందుకు సాగుతూ రాష్ట్రానికి మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. “కలిసి స్కేట్ చేద్దాం... కలిసి విజయాలు సాధిద్దాం” అనే సందేశంతో తెలంగాణ జట్టు సాధించిన ఈ ఘన విజయం రాష్ట్ర క్రీడా చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.



# ఐదు నెలల బకాయిల విడుదలతో సర్పంచులు ఆనందం

**తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్**



**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు అదే నెల 20వ తేదీన తమ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి,పారిశుధ్యం, తాగునీటి సరఫరా,పచ్చదనం, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి పలు అంశాల్లో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు.అయితే గత ఐదు నెలలుగా గౌరవ వేతనాలు అందకపోవడంతో పలువురు సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి సర్పంచ్‌కు నెలకు రూ.6,500 గౌరవ వేతనం చెల్లిస్తోంది. డిసెంబర్ నుంచి మే నెల వరకు ఐదు నెలల బకాయిలుగా ఒక్కో సర్పంచ్‌కు రూ.32,500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు.

# చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఉచిత టైలరింగ్ శిక్షణ బ్యాచ్-2 సర్టిఫికేట్ పంపిణీ

## బ్యాచ్-3 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది





**ఉప్పల్, జూన్,15( ప్రజాజ్యోతి ):** చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఉచిత టైలరింగ్ శిక్షణ బ్యాచ్-2 సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం బ్యాచ్-3 ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శిక్షణార్థులు, స్థానిక ప్రజలు విశిష్ట అతిథులు పాల్గొన్నారు.ఈ ఉచిత టైలరింగ్ కుట్టు శిక్షణ కార్యక్రమం ద్వారా అనేక మంది మహిళలు యువత ప్రయోజనం పొందారు.ఈ కార్యక్రమం లో శిక్షణ పొందిన వారు విలువైన టైలరింగ్ నైపుణ్యాలను అభ్యసించారు. ఇవి వారికి స్వయం ఉపాధి పొందడంలో జీవనోపాధిని మెరుగుపరుచు కోవడంలో సహాయపడతాయి. ఉచిత శిక్షణ సర్టిఫికెట్లు అందించినందుకు, అవి తమకు మెరుగైన భవిష్యత్తు ను నిర్మించుకోవడంలో తోడ్పడతాయని పేర్కొంటూ శిక్షణార్థులు చైల్డ్ వికాస్ ఫౌండేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథి బండారి లక్ష్మా రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే, సామాజిక సంక్షేమం సమాజాభివృద్ధి కోసం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని సేవలను ఎంతో ప్రశంసించారు. ఉచిత విద్యా సహాయం, వైద్య సేవలు, మధ్యాహ్న భోజన పథకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు సమాజంపై సానుకూల ప్రభావం చూపుతున్న ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రస్టీ పుష్పా రెడ్డి కి బ్రాంచ్ మేనేజర్ శ రమేష్ కు సమాజ సేవలో వారి అంకితభావం విశిష్ట సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టైలరింగ్ శిక్షకురాలు పంగా స్వప్న టీమ్ లీడర్లు ఎస్. మమత,అలివేలు, లక్ష్మి,లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం గా అమలు చేయడంలో చూపిన నిబద్ధత, కృషి,సహకారాన్ని ప్రశంసించారు.

# వీరభద్ర పూజ స్టోర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 15 (ప్రజాజ్యోతి)** అమావాస్యను పురస్కరించుకొని హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని శుభోదయ కాలనీ వైన్ జంక్షన్ సమీపంలో గల వీరభద్ర పూజ స్టోర్ నిర్వాహకులు పల్లేర్ల రూప వీరేశం దంపతుల ఆధ్వర్యంలో సుమారు 150 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లెర్ల రూప వీరేశం దంపతులు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వ్యక్తి ఆకలి తీర్చడంలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ దొరకదు అన్నారు. ప్రతినెల అమావాస్య రోజున నిరుపేదలందరికీ ఒక్కపూటైనా తమ చేతితో అన్నం వడ్డించి వారి ఆకలిని తీర్చాలనే సంకల్పంతో అమావాస్య రోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఇకపై ప్రతి అమావాస్యకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేందుకు, ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టి వారి ఆకలి తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గుండా నరసింహ,కాసం వెంకటయ్య,దాచేపల్లి శ్రీనివాస్,యమసాని శ్రీనివాస్,పల్లెర్ల సంతోష్, పల్లెర్ల సాయికుమార్,లింగ సత్యనారాయణ,బండారు రామ్మూర్తి,బండారు జనార్దన్,నల్లగొండ రామలింగయ్య,చిత్తలూరి శ్రీదేవి సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు.

# పెండింగ్లో ఉన్న పిఎఫ్ బకాయిలను వెంటనే జమ చేయాలి

**-ఏఐటీయూసీ మున్సిపల్ రంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం.**

**నిజాంపేట్ సర్కిల్లో పని కార్మికులకు వర్ష కాలం కిట్టును వెంటనే ఇవ్వాలి.**

**ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.**



**కత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజాజ్యోతి)** నిజాంపేట్ సర్కిల్లో పని చేసే కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న పిఎఫ్ బకాయిలు వెంటనే చెలించాలని, ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే వర్ష కాలం కిట్ వెంటనే ఇవ్వాల్ని, ఇతర సమస్యల పై సిఎంసీ, నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షాబీర్ అలీ కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ రంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే రెన్ కోర్టు, సబ్బులు, నూనె, గ్లౌజులు, యూనిఫామ్ డ్రస్, చెప్పులతో కూడిన కిట్ వెంటనే ఇవ్వాలని, గత ఏడు నెలలుగా పిఎఫ్ బకాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెలించాలని, గత నెల కార్మికులకు జీతంలో కొంత కోత విధించిరాని వాటిని వెంటనే సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నకంటి దస్తగిరి, బక్క మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్15(ప్రజాజ్యోతి)** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు బాటసారులు రాకపోకలు కొనసాగించే ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ అన్నారు.సోమవారం వనస్థలిపురం లో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిబ్బందితో కలసి పర్యటించారు. నీటి నిల్వలు ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిబాబు, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ సమాన విద్యా అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**తలకొండపల్లి,జూన్15 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యా వ్యవస్థలన్ని ధ్వంసం అయ్యాయని వాటి పూర్వ వైభోగం తీసుకొచ్చి అందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యసాధనగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు విద్యా కమిషన్ ఏర్పాటు చేసి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌తో పాటు నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఒకటి చొప్పున ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డా.చారగొండ వెంకటేష్ అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ ఇటీవల వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ పాఠశాలను మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని విద్యా కమిషన్ సభ్యులు డా.చారకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దలు,గ్రామ నాయకులు,ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఘన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డా.చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ పాఠశాల మంజూరు కావడం వల్ల పరిసర ప్రాంతాల విద్యార్థులకు కూడా మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో కులాల వారిగా,మతాలవారీగా వివిధ 22 రకాల పేర్లతో పాఠశాలలు కొనసాగుతున్నాయని ఇలాంటి పాఠశాలను ప్రోత్సహించకుండా రాష్ట్ర ప్రభుత్వం అందరికీ సమాన విద్యా అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,తెలంగాణ పబ్లిక్ పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో 3000 పైగా పాఠశాలలో ఈ సంవత్సరం నుండి నర్సరీ నుండి ఇంటర్ వరకు విద్యా విధానం కొనసాగుతుందన్నారు.మధ్యాహ్న భోజనంతో పాటు నర్సరీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ కూడా అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు.ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల విద్యా వ్యవస్థ అంతా ధ్వంసం అయిందని వాటి పూర్వ వైభవం కోసమే రాష్ట్రంలో 200 తెలంగాణ పబ్లిక్ పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.దీనితోపాటు అందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యసాధనగా యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు కూడా నియోజకవర్గానికి ఒకటి కేటాయిస్తూ వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నార.వెల్జాల్ గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ పాఠశాలను రూ.16 కోట్లతో నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.తదనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు కోరుకున్న విద్యాసంస్థ నేడు గ్రామానికి రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ఈ పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి,స్థానికంగానే నాణ్యమైన విద్యను పొందగలరని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని,తెలంగాణ పబ్లిక్ పాఠశాల గ్రామ భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.గ్రామ నాయకులు మాట్లాడుతూ...పాఠశాల మంజూరుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి,విద్యా కమిషన్ సభ్యులు డా.చారకొండ వెంకటేష్‌కి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల మంజూరును స్వాగతిస్తూ గ్రామ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.అనంతరం గ్రామ పెద్దలు,నాయకులు కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి,పాఠశాల విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.అలాగే వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులను,ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు.విద్యార్థినులకు రూ. 1116 నగదు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించారు. గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్,ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మివిజయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,ఎంఈఓ చాప్లా నాయక్,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నసీమా సుల్తానా,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎ.అంజయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ముజీబూర్ రహమాన్,కల్వకుర్తి జేఏసీ చైర్మన్ ఎ. సదానందం గౌడ్,మాజీ ఎంపీటీసీలు జి. శ్రీనివాసమూర్తి,ఎం.అంబాజీ,మాజీ ఉపసర్పంచులు బి.నర్సింలు,అజీజ్,మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్,టి.కృష్ణయ్య గౌడ్,వానరాశి వెంకటేష్,సి.లింగం యాదవ్,పులిజాల విష్ణు,టి.రాఘవేందర్ గౌడ్,ఎ.శ్రీశైలం గౌడ్,చింతకాయల రాము,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి. రమేష్ యాదవ్,వివిధ గ్రామాల నాయకులు,యువజన ప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చిన్న మొత్తాలతో గాలం- పెద్ద మొత్తాలకు టోకరా!

## -రోజుకు వేల రూపాయల ఆదాయం



**శేరిలింగంపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి):** కొద్దిరోజుల్లో డబ్బు రెట్టింపు టాస్క్ పూర్తి చేస్తే భారీ కమిషన్ ట్రేడింగ్ ద్వారా ఖచ్చితమైన లాభాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యంగా టెలిగ్రామ్ గ్రూపులు, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.

**మోసం ఎలా జరుగుతోంది?**

సైబర్ నేరగాళ్లు ముందుగా సోషల్ మీడియా లేదా టెలిగ్రామ్ ద్వారా బాధితులను సంప్రదించి ప్రత్యేక గ్రూపుల్లో చేర్చుకుంటారు. ఆ గ్రూపుల్లో అంతర్జాతీయ కంపెనీలు, ప్రముఖ హోటళ్లు, రిసార్టులు లేదా పెద్ద బ్రాండ్ల ప్రతినిధులమని చెప్పుకుంటూ నమ్మకం కల్పిస్తారు.పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో మొదట చిన్న చిన్న మొత్తాలను పెట్టుబడిగా పెట్టించి,కొంత లాభం వచ్చినట్లు ఆశ చూపించి, తర్వాత పెద్ద మొత్తంలో డబ్బును పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెడుతున్నారు.ఈ మోసాల్లో భాగంగా ప్రొడక్ట్ ప్రమోషన్ ఆన్‌లైన్ టాస్క్‌లు ఆర్డర్ బుకింగ్ ట్రేడింగ్ కార్యకలాపాలు వంటి పనులు చేస్తే అధిక కమిషన్ లేదా లాభాలు వస్తాయని నమ్మిస్తారు.ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ లేదా ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయించి, మొదట చిన్న మొత్తాలను పెట్టుబడిగా పెట్టిస్తారు. మొదట కొన్ని వందలు లేదా వేల రూపాయలు చెల్లించి నిజంగా లాభాలు వస్తున్నాయనే నమ్మకం కల్పిస్తారు. ఆ తర్వాత మరింత అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తారు.బాధితుడు పెట్టుబడులు పెంచిన కొద్దీ నకిలీ వెబ్‌సైట్‌లో భారీ లాభాలు వచ్చినట్లు చూపిస్తారు. కానీ డబ్బు విత్‌డ్రా చేసుకునే సమయంలో కొత్త కొత్త నిబంధనలు తెరపైకి తీసుకొస్తారు.ఖాతాలో లాభాలు కనిపిస్తాయి... కానీ డబ్బులు రావు!నకిలీ ట్రేడింగ్ లేదా పార్ట్‌టైమ్ జాబ్ వెబ్‌సైట్లలో భారీ లాభాలు వచ్చినట్లు చూపిస్తారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకునే సమయంలో కొత్త కొత్త కారణాలు చెబుతారు.డబ్బు ఉపసంహరించుకోవాలంటే అకౌంట్ వెరిఫికేషన్ ఫీజు ట్యాక్స్ క్లియరెన్స్ సెక్యూరిటీ డిపాజిట్ వీఐపీ అప్‌గ్రేడ్ విత్‌డ్రా అన్‌లాక్ ఛార్జీలు వంటి పేర్లతో మరిన్ని చెల్లింపులు చేయాలని డిమాండ్ చేస్తారు.

ఇప్పటికే పెద్ద మొత్తంలో డబ్బు పెట్టిన బాధితులు తమ డబ్బు తిరిగి వస్తుందనే ఆశతో మళ్లీ మళ్లీ డబ్బులు చెల్లిస్తారు. అయినప్పటికీ డబ్బు విత్‌డ్రా చేయలేరు.చివరికి నేరగాళ్లు బాధితులను బ్లాక్ చేయడం లేదా మరిన్ని డబ్బులు అడగడం జరుగుతుంది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక


- ఆర్డీఓ పార్థసింహారెడ్డి
- ప్రజావాణిలో 12 ఫిర్యాదుల స్వీకరణ



**చేవెళ్ల, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా నిలుస్తుందని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతగా స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం చేవెళ్ల డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 12 అర్జీలు అందినట్లు ఆర్డీఓ తెలిపారు. అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 3, పింఛన్లకు సంబంధించినవి 9 ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి మంచి అవకాశమని, ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**



**చేవెళ్ల జూన్ 15(ప్రజా జ్యోతి):** మండలంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి పురం దాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.. మండలంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యాశాఖ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు, ఇతర విద్యా సామగ్రిని నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులపై అధిక భారం మోపుతూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. కొన్ని విద్యాసంస్థలు సరైన అనుమతులు, కనీస మౌలిక వసతులు లేకుండా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ పరిరక్షణకు అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జైపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# "కైలాశేశ్వరుడి" సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజాజ్యోతి)** 125 - గాజులరామారం డివిజన్ మాదేవపురంలోని కైలాష్ హిల్స్ లోని కైలాశేశ్వరుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సందేశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యాదయ్య, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర మూర్తి, వసంత బాబు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, మసూద్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట-అంగన్వాడీ బాట' ర్యాలీ

పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు దోహదపడతాయి

ఇబ్రహీంపట్నం సీడీపీఓ వినీతాదేవి




**ఇబ్రహీంపట్నం జూన్ 15 ప్రజాజ్యోతి:** చిన్నపిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు దోహదపడతాయని ఇబ్రహీంపట్నం సిడిపిఓ వినీతాదేవి అన్నారు. ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బొంగుళూర్, ఆదిబట్లలో సీడీపీఓ వినీతాదేవి ఆధ్వర్యంలో 'అమ్మ మాట-అంగన్వాడీ బాట' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇళ్లకు వెళ్లి, రెండున్నరేళ్లు దాటిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీల్లో చేరేందుకు ఆసక్తి చూపిన పలువురు చిన్నారుల పేర్లను ఈ సందర్భంగా నమోదు చేసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషకాలతో ఆహార పదార్థాలు పిల్లలకు అందించడం జరుగుతుందని, పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు దోహదపడతాయని వినితదేవి అన్నారు బాలింతలకు గర్భిణీలకు కావాల్సిన పోషక ఆహార పదార్థాలు, సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్పంచులు..ఫుల్ ఖుష్

గౌరవ వేతనం నేరుగా ఖాతాల్లోకి

సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

ఒక్కొక్కరి ఖాతాలో రూ. 32,500/- జమ



**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం సర్పంచులకు గౌరవ వేతనం విడుదల చేయడంతో సర్పంచులు ఫుల్ ఖుష్ అయ్యారని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న సర్పంచులు ఇక ముందు మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధి పనుల్లో ఫుల్ జోష్ గా పాల్గొంటారని ఆయన అన్నారు.ఒక్కో సర్పంచ్కు నెలకు 6500/- చొప్పున మే వరకు గౌరవ వేతనాలు అకౌంట్లో వేసినట్లు ఆయన చెప్పారు.ఆరు నెలల తర్వాత తమ చేతికి తొలి వేతనం అందడంతో గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా సంతోషం వ్యక్తం చేశారు.

# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు





**స్లాబులు తొలగించి వరదకు దారి చూపుతున్న హైడ్రా**

**శంషాబాద్, అత్తాపూర్, కొండాపూర్ లో హైడ్రా చర్యలు**

**వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**స్లాబులు తొలగించిన దగ్గర గ్రిల్స్ ఏర్పాటు చేయాలంటూ ఆదేశం**





**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** కాలువలపైన వేసిన స్లాబులే వరదకు కారణంగా నగరంలో పరిణమించింది. కనీసం డీ సిల్టింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేయడంతో సమస్యల తీవ్రత పెరుగుతోంది. కొండాపూర్‌లోని జూబ్లీగార్డెన్, శంషాబాద్, అత్తాపూర్, రామ్‌దేవ్‌బాబానగర్ ప్రాంతాల్లో వరద ముప్పునకు నాలాల్లో పేరుకుపోయిన పూడికే ప్రధాన కారణంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయి పర్యటనలో తెలిందింది. ప్రతి 3 మీటర్లకు వరద కాలువలను ఓపెన్ చేసే వ్యవస్థ ఉంటే.. డీసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో జరిగేవని స్థానిక అధికారులు చెప్పారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ డి. జోయెల్ డేవిస్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు. వందల మీటర్ల కొద్దీ స్లాబ్‌లు తెరవడానికి కూడా వీలు లేకుండా మూసేయడంతో లోతట్టు ప్రాంతాలలో పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయి వరద ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయనేది క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు నిర్ధారించారు.

**శంషాబాద్, అత్తాపూర్‌లోనూ అదే పరిస్థితి**

కొండాపూర్ జూబ్లీగార్డన్స్‌లోని పరిస్థితే శంషాబాద్, రాందేవ్‌బాబానగర్,అత్తాపూర్ ప్రాంతాల్లో రహదారులు జలమయం అవ్వడానికి ప్రధాన కారణమని అధికారులు నిర్ధారించారు. రాందేవ్‌బాబానగర్ వద్ద ఊరకుంటకు వెళ్లాల్సిన వరద నీరు ఇన్‌లెట్లు సరిగా లేకపోవడంతో శంషాభద్ విమానాశ్రయం రోడ్డులో నీరు నిలిచిపోవడానికి గల కారణమని స్థానిక అధికారులు చెప్పారు. పీవీనరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబరు 265 వద్ద కూడా మీరాలం చెరువులోకి వెళ్లాల్సిన ఇన్‌లెట్లు పూడుకుపోవడంతో సమస్య తలెత్తుతోందని పేర్కొన్నారు. ఇక పిల్లర్ నంబరు 191 వద్ద మూసీలోకి వెళ్లాల్సిన వరద కాలువలు కూడా సరిగాలేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఈ మూడు ప్రాంతాల్లో వరద నిలవడానికి వీలు లేదని.. నాలాలు పూడుకు పోతే వెంటనే స్లాబులు తొలగించి.. పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైడ్రా అసెట్ విభాగం ఇన్‌స్పెక్టర్లతో పాటు.. ఆ ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న ఎస్‌వోలను ఆదేశించారు. వారం రోజుల్లో మళ్లీ ఈ ప్రాంతాలను పరిశీలిస్తానని.. అప్పటికి శాశ్వత పరిష్కారం చూపిపంచాలని సూచించారు. ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీసు విభాగాలు సంయుక్తంగా పని చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, జిహెచ్ఎంసి సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందెల వ్యాపారం కొనసాగించాలి

**ద బేక్ హౌస్ స్వీట్ షాప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**





**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** వినియోగదారులు నచ్చేలా మెచ్చేలా వ్యాపారం నిర్వహించడం, వారి మనసులను గెలుచుకోవచ్చని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు. గాజుల రామారంలో బాబు మహేష్ నరేష్ అభినయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద బేక్ హౌస్ స్వీట్ షాప్ ను సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, యాకనారాయణ, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**ఉప్పల్,జూన్ 15,(ప్రజాజ్యోతి)** మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని లావణ్య ఏఏఈ ఆపరేషన్ రామంతపూర్ తెలియజేసిన ప్రాంతాలు 11 కేవీ చర్చ్ కాలనీ ఫీడర్ సమయం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ నిర్వహణ పనుల కారణం చేత ప్రగతి నగర్ జిహెచ్ఎంసి పార్క్, ఇందిరా నగర్ జెండా, సత్యనారాయణ ఆలయ వీధి, నెహ్రూ నగర్ పోచమ్మ ఆలయం, ఆనంద్ నగర్ పరిసర ప్రాంతాలు. 11 కేవీ శ్రీనగర్ కాలనీ ఫీడర్ సమయం: మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శ్రీనగర్ కాలనీ రోడ్డు నం: 1 నుండి 3 ఉ 7 నుండి 15 వరకు, కుర్మ నగర్, సత్య నగర్, శాంతి నగర్,పాత రామాంతపూర్, భారత్ నగర్ కమ్యూనిటీ హాల్, సిందూర్ కాలనీ పరిసర ప్రాంతాలు. కే లావణ్య ఆపరేషన్ రామంతపూర్ తెలిపారు కె. లావణ్యఏ ఏ ఈ ఏ/ఆపరేషన్/రామాంతపూర్ టీజీస్పడీసీల్ తెలియజేశారు

## సట్టా స్థావరంపై పోలీసుల దాడి.. 14 మంది అరెస్ట్

**బోయిన్‌పల్లి, జూన్ 15.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సట్టా జూదం నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2.29 లక్షల నగదు, 14 మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. ఆర్ఆర్ నగర్‌లోని మమత నిలయం లో కొందరు సట్టా నిర్వహిస్తున్నట్లు ఆదివారం రాత్రి బోయిన్‌పల్లి ఎస్ఐ వి. శివశంకర్‌కు సమాచారం అందింది.దీంతో బేగంపేట్ ఏసీపీ అనుమతితో ఇద్దరు పంచుల సమక్షంలో పోలీసు సిబ్బందితో కలిసి రాత్రి 8.55 గంటలకు దాడి నిర్వహించారు.స్థలంలో 14 మంది సట్టా ఆడుతూ పట్టుబడగా, వారి వద్ద నుంచి రూ.2,29,000 నగదు, 12 స్మార్ట్‌ఫోన్లు, రెండు కీప్యాడ్ ఫోన్లు, ఒక సీల్డ్ కార్డుల పెట్టె, రెండు ప్యాకెట్ల కార్డులు, రెండు లూజ్ డెక్కుల కార్డులను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో సట్టా నిర్వహణకు సంబంధించిన నగదును ప్రధాన నిర్వాహకుడు గోడుగు చందుకు పంపుతున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో గేమింగ్ చట్టంలోని సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే యాదయ్యపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు**

**- కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అబ్దుల్ గని**



**చేవెళ్ల, జూన్ 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలను కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అబ్దుల్ గని తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే యాదయ్య పనితీరును నియోజకవర్గ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తున్నారని తెలిపారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతుండటంతో ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు దిగుతున్నాయని విమర్శించారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ ప్రగతే లక్ష్యంగా ఎమ్మెల్యే యాదయ్య ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అబ్దుల్ గని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## మా కాలనీల సమస్యలను పరిష్కరించండి

**జోనల్ కమిషనర్ కు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్ లు వినతి**

**బోనాల పండుగకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి**



రాజేంద్రనగర్,జూన్ 15 (ప్రజా జ్యోతి) బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సీనియర్ నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్ లు జోనల్ కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సీనియర్ నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాబోయే బోనాల పండుగకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుద్వేల్ రైల్వే స్టేషన్, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీలలో సిసి రోడ్డు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని. అదేవిధంగా అమ్మవారి ఆలయాల ప్రాంగణంలో శానిటేషన్ పనులు అధ్వానంగా ఉన్న రోడ్లకు సిసి రోడ్డు పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## తలకొండపల్లి నూతన ఎంపీడీవోకు సన్మానం



**తలకొండపల్లి,జూన్15 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవో సీతారావమ్మను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన ఎంపీడీవోను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు,సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు రొయ్యల మహేష్ తదితరులు ఉన్నారు..

## కాలభైరవ ఆలయానికి సెలబ్రిటీల తాకిడి

**తెలంగాణ ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు దంపతుల అభిషేకం**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ కార్యకర్తలతో అభిషేకం**

**మరిపెడగా రమాకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో అభిషేకం అన్న ప్రసాద వితరణ,**






**ఉప్పల్, జూన్15,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ హెచ్ఎండిఏ అవుట్ నందు స్వయంభుగా వెలసిన ఉప్పల్ కాలభైరవ స్వామి ఆలయంలో అధిక జేష్ఠ మాస అమావాస్య పూజలు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యాయి ప్రారంభం అయినాయి, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధ్యక్షుడు దిల్ రాజు దంపతులు ఉదయం 6:30 గంటలకు కాలభైరవుని సన్నిధిలో అభిషేకం చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏడున్నర గంటలకు స్వామివారికి అభిషేకం చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు అనంతరము ఆలయ కమిటీ సభ్యులు ఎం, రమాకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో అభిషేకం చేసి స్వామివారి ఆశీస్సులు పొంది స్వామివారికి నైవేద్యం సమర్పించారు,అన్నప్రసాద వితరణ కూడా ఆయనే చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సెలబ్రిటీ దిల్ రాజు దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పొట్లూరి ఉపేందర్ శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరము ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అలాగే కమిటీ శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది . ఆలయ కమిటీ సభ్యులు రమాకాంత్ రెడ్డికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అనంతరం దేవుని ప్రసాదాలు అందజేసి ధన్యవాదాలు తెలిపారు,

## ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారంకై ఎంపీడీవోకు వినతి



**తలకొండపల్లి,జూన్15 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని ఉప సర్పంచ్‌లకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సోమవారం ఎంపీడీవో సితారావమ్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఉపసర్పంచ్ లకు ఇప్పటివరకు డిజిటల్ సిగ్నేచర్ కీలు,పెన్‌డ్రైవ్‌లు జారీ కాకపోవడం వలన అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నామని తెలిపారు.మండలంలోని మరికొన్ని గ్రామాల్లో నిధుల లావాదేవీల సమయంలో ఉప సర్పంచ్‌ల మొబైల్ నెంబర్లకు ఓటిపి రాకపోవడం వల్ల చెక్ పవర్ సక్రమంగా అమలు కావడం లేదని ఉప సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నట్లు ఎంపీడీవోకు వివరించారు.తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఉప సర్పంచ్‌లకు చట్టబద్ధంగా కల్పించిన అవకాశాలు ఈ కారణంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని వారు కొనియాడారు.మండలంలోని సర్పంచ్‌లకు వెంటనే డిజిటల్ సిగ్నేచర్ కీలు జారీ చేయాలని,ఓటీపీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎంపిడీఓను కోరారు.ఉప సర్పంచ్‌ల సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు కోరారు.ఈ సమస్యలపై స్పందించిన ఎంపిడీఓ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఉపాధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన ఈటల రాజేందర్

## మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున సాయం చేయాలని డిమాండ్





**అల్వాల్, జూన్ 15.(ప్రజా జ్యోతి):** అల్వాల్ టెలికం కాలనీలో విద్యుత్ తీగలు తెగిపడి కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన సందీప్, ఆయన కుమార్తె రీతిక కుటుంబ సభ్యులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన అత్యంత విషాదకరమని అన్నారు. భార్య కళ్లముందే భర్త, కుమార్తె ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోవాల్సి ఉన్నప్పటికీ గంటన్నర నుంచి రెండు గంటల వరకు ట్రిప్ కాకపోవడం సంబంధిత శాఖల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అత్యవసర ఫోన్ కాల్స్ వచ్చినా అధికారులు వెంటనే స్పందించకపోవడం బాధాకరమన్నారు. వర్షాకాలానికి ముందే చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ లైన్ల భద్రతపై చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. రెండు గంటల పాటు కుటుంబ సభ్యులు అనుభవించిన వేదనను ఎవరూ తీర్చలేరని అన్నారు. మృతుడు సందీప్ కుటుంబానికి ప్రధాన ఆధారమని, ఆయన తల్లి క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఈ ఘటనతో కుటుంబం మరింత దయనీయ పరిస్థితుల్లోకి వెళ్లిందని తెలిపారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి సాధారణ ఎక్స్‌గ్రేషియాకు భిన్నంగా ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, ఇద్దరు మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే సందీప్ భార్యకు జీవనోపాధి కోసం ప్రభుత్వంలో, ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో తగిన ఉద్యోగం కల్పించాలని కోరారు. ఘటనకు బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి చర్యలుతీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ వర్మ, జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, బొల్లారం డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, వెంకటాపురం శ్రీధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, సంజయ్, సూర్య ప్రకాష్, రాజిరెడ్డి, మహిళా నాయకులు సుజాత, కరుణ శ్రీతో పాటు అల్వాల్ సర్కిల్‌కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక బలం

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

పశువులకు జబ్బ,గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేసిన

జూనియర్ పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి





**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి)** పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక బలమని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గొంతు,జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు జూనియర్ పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..వర్షాకాలంలో పశువులకు ప్రధానంగా వచ్చేవ్యాధులు గేదెలలో గొంతువాపు గోజాతి పశువులలో జబ్బవాపు గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలలో వస్తుందని,ఈ వ్యాధిని గురకవ్యాధి అని కూడా అంటారు,గొంతువాపు వ్యాధి లక్షణాలు 104 -106 జ్వరం,కళ్ళు ఎర్రబడి నీరు కారటం,గొంతు పైభాగాన మెడ కింద వాపు,శ్వాస పీల్చేటప్పుడు పశువులు ఆయాసపడతాయి అని జబ్బా వాపు వ్యాధి లక్షణాలు బలంగా ఆరోగ్యంగా ఉన్న గోజాతి పశువులలో ఎక్కువగా వస్తుందని జబ్బా,తొడ కండరాల పైన వాపు కనబడుతుందని, పశుపోషకులుముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పశు యాజమానూలు అప్రమత్తంగా ఉండి రోగాల భారీ నుండి తమ పశువులను కాపాడుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన పలువురు

కాంగ్రెస్ నాయకులు, అభిమానులు



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# రోడ్డు పనులు ప్రారంభించాలని కాలనీవాసులు జోనల్ కమిషనర్ కు వినతి



**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ లక్ష్మి గూడ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి లక్ష్మీగూడా లో గత నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేత లక్ష్మీగూడా లోని లక్ష్మీ సంగం పక్కన నుండి సీసీ రోడ్డు కొరకు 27 లక్షల 20వేల రూపాయలతో వేయడానికి శంకుస్థాపన చేయడం జరిగింది . నాలుగు నెలలవుతున్నప్పటికీ రోడ్డు పని ఇంతవరకు ప్రారంభించలేదు లక్ష్మీగూడా నుండి మల్లికార్జున నగర్ కాటేదాన్ పద్మశాలి పురం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మాయమై రోడ్డు నిండా మురికి నీటితో ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోనందున సోమవారం జోనల్ కమిషనర్ ను మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడికే మహేందర్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కమిషనర్ గారికి పత్రం ఇవ్వడం జరిగింది. జోనల్ కమిషనర్ కమిషనర్ వెంటనే స్పందించి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్, ఆంజనేయులు, కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం ఎన్నిక

అధ్యక్షుడుగా మచ్చ అనిల్ కుమార్ (గునగల్)

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి



**యాచారం జూన్ 15 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మండల ఉపసర్పంచ్‌ల ఫోరం ఎన్నికల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్‌లు పాల్గొని, ఏకగ్రీవంగా ఫోరం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మచ్చ అనిల్ కుమార్ (గునగల్ ఉప సర్పంచ్), ఉపాధ్యక్షుడుగా విస్లావత్ రాజు (తక్కళ్ళపల్లి తండా ఉప సర్పంచ్), ప్రధాన కార్యదర్శిగా దెంది మధుకర్ రెడ్డి (మేడిపల్లి ఉప సర్పంచ్), జాయింట్ సెక్రటరీలుగా గౌర నాగరాజు (ధర్మన్నగూడ ఉప సర్పంచ్), అనమోని రవీందర్ (కుర్మిద్దా ఉప సర్పంచ్), కోశాధికారిగా రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ (మల్కీజ్‌గూడ ఉప సర్పంచ్), ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సమావేశంలో పాల్గొన్న ఉపసర్పంచ్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి

---జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్





**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదని జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ అన్నారు.

సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బాబుల్ రెడ్డి నగర్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలు మేరకు 8 లక్షల రూపాయల సీవరేజ్ పైప్ లైన్ శ్రీ పోచమ్మ దేవాలయం నుండి శ్రీ పోతరాజు మల్లేష్ ఇంటి వరకు వేయడాన్కి పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి నై ధ్యేయంగా రాజేంద్రనగర్ నియాజక వర్గం ముందుకు తీసుకుని వెళుతున్నారు. అందులో మన కొత్తగా ఏరపడ్డ కాటేదాన్ డివిజన్ లో ఇంకా ఎక్కవ గా ద్రుష్టి పెట్టి బాబుల్ రెడ్డి నగర్ లో గల నర్సాబాయి కుంట మంచి అందమైన పార్కు చేయడాన్కి గత ఐదు రోజుల క్రితమే అన్ని శాఖల అధికారుల ని పిలిచి పార్కు కోసం అన్ని అనుమతులు తీసువడం జరిగిందన్నారు. త్వరలో పార్క్ కోసం శంకుస్థాపన చేస్తారు. ఈ పార్కు బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్, సాయిబాబా నగర్, రామ కృష్ణ హీల్స్, బృదావన్ కాలని, ఆదర్శ నగర్, టాటా నగర్ దాదాపు గా 15000 వేల జనాభాని ద్రుష్టిలో పెట్టుకుని పార్కు నిరమిస్తున్నారు. అవి కాకుండా డ్రైనేజీ. కృష్ణ వాటర్ మంచి నీరు విధి దీపాలు ఇలాంటి పనులు ఎన్నో జరుగుతున్నాయి వర్ష కాలం వచ్చినప్పుడు అక్కడ అక్కడ చిన్న గుంతలో నీళ్లు నిలపడ్డాయి అని ఆదివారం బిఆర్ఎస్ నాయకులు గల్లీ లో తిరుగుతూ ఎమ్మెల్యేను విమర్శించడం జరిగిందని, ఎమ్మెల్యేను విమర్శించేస్తాయి బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. మరోసారి ఎమ్మెల్యే పై అనుచిత చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ డివిజన్ ప్రసిడెంట్ ధనుంజయ్, నాయకులు ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, ఫాయిమ్, లక్మరెడ్డి,జగన్, పోతరాజు మల్లేష్, ఓరుగంటి మల్లేష్,పవన్, ప్రకాష్, యాదయ్య తదితరులు పాలొగన్నారు.

# బావిలో ఈతకు దిగి బాలుడు అదృశ్యం

.డెయిరీ ఫారం అటవీ ప్రాంతంలో విషాదం.. బాలుడి కోసం గాలింపు





బోయిన్ పల్లి, జూన్ 15.(ప్రజా జ్యోతి): స్నేహితులతో కలిసి అటవీ ప్రాంతానికి వెళ్లిన ఎనిమిదేళ్ల బాలుడు అనుమానాస్పదంగా అదృశ్యమైన ఘటన బోయిన్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. బాలుడు పాత బావిలో ఈతకు దిగిన అనంతరం కనిపించకుండా పోవడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనాజిగూడ యాదమ్మనగర్‌కు చెందిన సులివేరి నితీష్ కుమార్ (8), దివంగత భాస్కర్ కుమారుడు. సోమవారం తన స్నేహితులతో కలిసి మలమూత్ర విసర్జన నిమిత్తం డెయిరీ ఫారం అటవీ ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ సమీపంలోని పాత బావి వద్దకు చేరుకున్న అనంతరం, స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు బావిలోకి దిగినట్లు సమాచారం. అయితే కొద్దిసేపటి తర్వాత నితీష్ కుమార్ కనిపించకుండా పోవడంతో తోటి బాలురు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బోయిన్‌పల్లి పోలీసులు తెలిపారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లవేళలా ముందుంటా

సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగదను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపుడి గాంధీ





**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానంద నగర్ మెయిన్ రోడ్ లో మిగిలిపోయిన సర్వీస్ రోడ్డు పనుల గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులు త్వరలోనే మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న మూడు కరెంటు స్తంభాలు తొలగించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్ శ్రీనివాసరావు, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, శ్రీధర్ జి ప్రసాద్, కృష్ణ రాజు, నాయకులు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, మల్లయ్య, శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**ఉప్పల్,జూన్ 15,(ప్రజాజ్యోతి)** మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని లావణ్య ఏఏఈ ఆపరేషన్ రామంతపూర్ తెలియజేసిన ప్రాంతాలు 11 కేవీ చర్చ్ కాలనీ ఫీడర్ సమయం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ నిర్వహణ పనుల కారణం చేత ప్రగతి నగర్ జిహెచ్ఎంసి పార్క్, ఇందిరా నగర్ జెండా, సత్యనారాయణ ఆలయ వీధి, నెహ్రూ నగర్ పోచమ్మ ఆలయం, ఆనంద్ నగర్ పరిసర ప్రాంతాలు. 11 కేవీ శ్రీనగర్ కాలనీ ఫీడర్ సమయం: మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శ్రీనగర్ కాలనీ రోడ్డు నం: 1 నుండి 3 ఔ 7 నుండి 15 వరకు, కుర్మ నగర్, సత్య నగర్, శాంతి నగర్,పాత రామాంతపూర్, భారత్ నగర్ కమ్యూనిటీ హాల్, సిందూర్ కాలనీ పరిసర ప్రాంతాలు. కే లావణ్య ఆపరేషన్ రామంతపూర్ తెలిపారు కె. లావణ్యఏ ఏ ఈ ఏ/ఆపరేషన్/రామాంతపూర్ టీజీస్పడీసీల్ తెలియజేశారు

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**మేడ్చల్, జూన్ 15 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేస్తుందని ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం పాషా అన్నారు. సోమవారం పాఠశాలల పునః ప్రారంభోత్సవం నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు రాజపులరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్నటువంటి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లను స్థానిక కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేష్ గౌడ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం కేఎల్ఎం ఫ్యాషన్ ముందు మాక్ డ్రిల్




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 15 (ప్రజాజ్యోతి)** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు కురిసి వరదలు ప్రవహిస్తే ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలనే అంశంపై వనస్థలిపురం కె.ఎల్.ఎమ్ ఫ్యాషన్ ముందు మాకు డ్రిల్ నిర్వహించినట్లు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిబాబు, వనస్థలిపురం ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొనగా భారీ వర్షాల వలన వరదలు సంభవించినప్పుడు డిఆర్ఎఫ్ సిబ్బంది ఎలాంటి సహాయక చర్యలు చేపడతారో మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు.

# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలు

**విద్యార్థినులకు బోధనోపకరణాల పంపిణీ**

**విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





**మొయినాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని నదీమ్‌నగర్ గ్రామంలోని కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు బోధనోపకరణాలు పంపిణీ చేశారు. విద్యార్థినుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్ లక్ష్మారెడ్డి ,గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్, పాల్గొన్నారు. వారు విద్యార్థినులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు తదితర విద్యా సామగ్రిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# ఘనంగా అమావాస్య పూజలు

**భక్తులకు అన్నదాన కార్యక్రమాలు**




**బోయిన్‌పల్లి, జూన్ 15.(ప్రజా జ్యోతి):** అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తా శివపార్వతి అపార్ట్‌మెంట్ సమీపంలోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహ, శ్రీకాంత్, రామారావు, కృష్ణ పాల్గొన్నారు.కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి, విట్టల్‌రావు, సాయి, విజయలక్ష్మి, పవన్, వరప్రసాద్, జయనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు సభ్యులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమం



**తలకొండపల్లి జూన్15 (ప్రజాజ్యోతి)** యూరియా బుకింగ్ యాప్ పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తలకొండపల్లి ఏఓ రేణుకా చక్రవర్తిని అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు యూరియా యాప్ పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఓ రేణుకా చక్రవర్తిని మాట్లాడుతూ....వ్యవసాయేతర అవసరాలకు ఎరువులను దారి మళ్లించడాన్ని కట్టడి చేసేందుకు యాప్ విధానాన్ని తెచ్చామని చెప్పారు.వాస్తవ సాగుదారులకు యూరియా,డీఏపీ వంటి ఎరువులు అవసరం మేరకు లభ్యత ఉంటుందని భరోసా ఇచ్చారు.రైతులు తమకు ఇష్టమైన ప్రాంతంలోని విక్రయ కేంద్రాల నుంచి ఎరువులు తీసుకునే వెసులుబాటు ఈ యాప్‌లో ఉందన్నారు. వాస్తవ సాగుదారులకు యాప్ గురించి అవగాహన కల్పించాలని, అలాగే అనర్హులకు లభ్యత ఉండదన్న సంకేతం ఇవ్వాలని స్పష్టం చేశారు.యూరియా కోసం రైతులు ఇంట్లో కూర్చొని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సంచులను బుక్ చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,ఎఈఓ లలిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేవెళ్లలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**చేవెళ్ల, జూన్ 15(ప్రజా జ్యోతి):** 33/11 కేవీ చేవెళ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ చేవెళ్ల ఫీడర్‌కు సంబంధించి చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ పనుల కారణంగా మంగళవారం (16-06-2026) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చేవెళ్ల ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని సహించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ, ఆపరేషన్, టీజీఎస్‌పీడీసీఎల్ చేవెళ్ల విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు**



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# మొయినాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా యోగా వాక్ నిర్వహణ,

**ఆరోగ్యమే మహాభాగ్యం.. యోగాతో శారీరక, మానసిక దృఢత్వం**

**చిల్కూరు వార్డు కార్యాలయంలో కామన్ యోగా ప్రోటోకాల్ కార్యక్రమం**





**మొయినాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిల్కూరు వార్డు కార్యాలయంలో సోమవారం ఉదయం "యోగా వాక్" మరియు "కామన్ యోగా ప్రోటోకాల్" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అన్ని వయసుల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ వాలంటీర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా వ్యాయామాలు చేశారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సంయుక్త రాణి, యోగా శిక్షకురాలు యల్గని మహేశ్వరి గౌడ్, పల్లె దవాఖానా వైద్యుడు డాక్టర్ సాయిబాబా, ఏఎన్ఎం అనిత హాజరయ్యారు. ఆశా కార్యకర్తలు లత, వందన, విజయలక్ష్మి, సునీత తదితరులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకురాలు మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా పొందవచ్చని తెలిపారు. డాక్టర్ సాయిబాబా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులను దూరం చేసుకోవడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని వైద్య బృందం పిలుపునిచ్చింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఈగిల్ టీంతో కలిసి శంషాబాద్ పోలీసుల దాడులు

**నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లు స్వాధీనం**

**గుట్కా, గంజాయి,టొబాకో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**--శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి**









**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** గుట్కా, గంజాయి,టొబాకో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీసులు, ఈగిల్ నార్కోటిక్ డ్రగ్స్ బృందం సంయుక్తంగా పాలమాకుల,కవేలిగూడ, ముచ్చింతల్ గ్రామాల పరిధిలోని కిరాణా దుకాణాలు, పాన్ షాప్ లు, హోటల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి, నిషేధిత టొబాకో ఉత్పత్తులు, మాద కద్రవ్యాలకు సంబంధించిన వస్తువుల విక్ర యాలపై ప్రత్యేక దృష్టిసారించి తనిఖీలు చేప ట్టారు. ఈ సందర్భంగా కవేలిగూడ లోని ఎస్కే పాన్ షాప్,తవక్కల్ పాన్ షాపులలో షేధిత టొబాకో, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిషేధిత మాదకద్రవ్యాలు, టొబాకో ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలు అక్రమ విక్రయాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# నూతన తాహసిల్దార్ శ్రీనివాస్ ను సన్మానించిన చైర్పర్సన్



**శామీర్ పేట్ , జూన్ 15,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట మండల నూతన తాసిల్దార్ (ఎం.ఆర్.ఓ)గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. శ్రీనివాస్ ను సోమవారం అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల అమలు లో ముందుండాలని ఆకాంక్షించారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు నేమూరి రాంప్రసాద్ గౌడ్, అబ్బగౌని భాస్కర్ గౌడ్, చాట్లపల్లి నర్సింగరావు,తుంకి లక్ష్మయ్య ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# దళితుల ఇనాం భూములపై అక్రమాల ఆరోపణలు

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు....






**కొంపల్లి, జూన్15(ప్రజాజ్యోతి) న్యూస్:-** దుండిగల్-గండి మైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 150/1లో ఉన్న తమ ఇనాం భూమిపై అక్రమాలు జరిగాయని సురకొంటి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. బాధితుల కథనం ప్రకారం, తమకు చెందిన 2 ఎకరాల 14 గుంటల భూమిలో కొంత భాగాన్ని జీపీఏ ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి, పహాణిలో మ్యూటేషన్ నమోదు చేయించుకున్నారని పేర్కొన్నారు. అదే పత్రాల ఆధారంగా నకిలీ ఓ ఆర్ సి పొందడంతో పాటు భూమిని నాలా కన్వర్షన్ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. రఘువీర్ సింగ్ పేరిట ఉన్న 137 ఖాతా నంబర్ భూమికి తమ ఇనాం భూములతో ఎలాంటి సంబంధం లేదని సురకొంటి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ భూమిని ఆధారంగా చేసుకుని జరిగిన రిజిస్ట్రేషన్లు చెల్లవని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. అధికారులు అవినీతికి పాల్పడి దళితులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.

# అపస్మారక స్థితిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆచూకీ తెలిసినవారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** అపస్మాకస్థితిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న ఉదయం 06:30 గంటల సమయములో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందజా 40 - 45 సంవత్సరాలు, ఎల్లమ్మబండ నుంచి కెపిహెచ్బి వెళ్ళేటప్పుడు భవ్యస్ తులసి వనం దాటిన తరువాత రోడ్ పైన తూలుతూ నడుస్తూ కుప్ప కూలిపోగా అటుగా వెళ్తున్న కొందరు వ్యక్తులు అప్పుడు తనని రామ్ సాయి ఆటో మొబైల్ మెకానిక్ షాప్ ముందు కూర్చోపెట్టగా ఆ వ్యక్తి కాసేపటికే అక్కడ పడుకొని లేవకుండా చనిపోయాడు. అక్కడి ప్రజలు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తి బట్టలు మాసిపోయి, పైకి చెత్త ఎరుకొనే వ్యక్తి లా వున్నాడు, కావున అట్టి వ్యక్తి సమాచారం తెలిసిన వారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని పోలీసులు తెలిపారు. ఈ క్రింది నెంబర్లను 8712663230, 8712568270 సంప్రదించాలని తెలిపారు.

# "కైలాశేశ్వరుడి" సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజాజ్యోతి) 125 -** గాజులరామారం డివిజన్ మాదేవపురంలోని కైలాష్ హిల్స్ లోని కైలాశేశ్వరుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సందేశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యాదయ్య, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర మూర్తి, వసంత బాబు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, మసూద్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం

- మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్



**మేడ్చల్, జూన్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా మేడ్చల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీర్ల రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మెరుగైన బోధన విధానాలను అమలు చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెర్ల రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో ఘనంగా అంగన్‌వాడీ కేంద్రం పునఃప్రారంభం



**తలకొండపల్లి,జూన్ 15 (ప్రజాజ్యోతి)** అంగన్‌వాడీలో చిన్నారుల మంచి భవిష్యత్తు,వారి విద్యా,ఆరోగ్య వికాసమే లక్ష్యంగా జూలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఘనంగా పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ మరియు పంచాయతీ కార్యదర్శి విజయ్‌భాస్కర్‌లు కలిసి చిన్నారులకి ఫ్లవర్స్ ఇచ్చి కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ-స్కూల్),ఆరోగ్యం మరియు తగిన రక్షణ కల్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి,ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది రాజమణి,జి.మల్లేశ్వరి,శైలజ,రూప మరియు స్థానిక వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి 118 ఫిర్యాదులు: బారులు తీరిన అర్జీదారులు.!

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

సంబంధిత అధికారులకు హెచ్చరిక

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి





**ఇబ్రహీంపట్నం జూన్ 15 ప్రజాజ్యోతి:** ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (118) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-- 28, ఇతర శాఖలు -- 90, మొత్తం 118 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అనంత రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన రిపోర్టర్ వెంకటేష్, పలువురు నాయకులు**




**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా పాత్రికేయుడు పంతం వెంకటేష్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్ సీఐ వెంకటేశును శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# సూర్యానగర్ ఫేజ్-2లో వర్షపు నీటి సమస్య తీవ్రం..

**వెంటనే పరిష్కారం చూపాలని స్థానికుల విజ్ఞప్తి**





**అల్వాల్, జూన్ 15 ( ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని సూర్యానగర్ ఫేజ్-2 కాలనీలో వర్షాకాలం ప్రారంభం కావడంతో వర్షపు నీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఏ. వేణు కుమార్ ఇంటి సమీపంలోని గల్లీలో భారీగా వర్షపు నీరు నిల్వ ఉండడంతో స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇదిలా ఉండగా, భూగర్భ మురుగు కాలువ (యూజీడీ) పైపులు జామ్ కావడంతో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు, ఇతర కీటకాలు అధికంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి నెలకొంటోందని, తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి యూజీడీ పైపులను సక్రమంగా నిర్వహించాలని వారు కోరుతున్నారు. స్థానిక నాయకుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న వర్షపు నీటి నిల్వ, మురుగు నీటి సమస్యలను జీహెచ్ఎంసీ అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా రోడ్లపై నిలిచే వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాలనీవాసులు కూడా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# మహిళా అదృశ్యం



**బోయిన్‌పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** భార్య కనిపించకుండా పోవడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి మద్యం సేవించి బ్లేడ్‌తో చేతిని కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. న్యూ బోయిన్‌పల్లి ఖడక్‌పురా నేతాజీ నగర్‌కు చెందిన మహ్మద్ ఖలీద్ (37) భార్య నాజియా బేగం ఈ నెల 13 నుంచి కనిపించకుండా పోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించకపోవడంతో ఖలీద్ తీవ్ర మనస్తాపానికి గురై ఈ చర్యకు పాల్పడ్డాడు. ఆయన ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు మహిళ అదృశ్యం కేసు (క్రైం నెం.365/2026) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నాజియా బేగం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేజీబీవీలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- తెలుగు, ఫిజిక్స్, జువాలజీ విభాగాల్లో ఖాళీలు



**చేవెళ్ల, జూన్ 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రత్యేక అధికారి శ్వేతా రెడ్డి తెలిపారు. కేజీబీవీ కళాశాలలో విద్యార్థినులకు బోధించేందుకు తెలుగు, ఫిజిక్స్, జువాలజీ సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని తెలిపారు. నిర్ణీత గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం

**సంఘ కార్యాలయం ఏర్పాటుకు సహకారం అందించిన ముద్దం నర్సింహ యాదవ్**



**బోయిన్‌పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ స్టేట్ బిల్డింగ్ మెటీరియల్ ఇండస్ట్రియల్ నాన్-రెసిడెన్షియల్ కార్మికుల సంఘం సభ్యులు ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంఘానికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు. కార్మికుల సమస్యలను ఓపికగా విన్న ఆయన, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సంఘ కార్యకలాపాల నిర్వహణకు కార్యాలయం అవసరమని సభ్యులు కోరగా, స్వంత నిధులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనువైన షట్టర్‌ను చూపించి సహకారం అందించారు. కార్మికుల ఐక్యత, అభివృద్ధి కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు.

# మహిళా రైతు ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం

మండల మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎన్నిక
చైర్మన్‌గా లక్ష్మి, వైస్ చైర్మన్ గా పద్మ ఎన్నిక
9 మంది బోర్డు అఫ్ డైరెక్టర్ల ఎన్నిక



**యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి):** మండల మహిళా సమాఖ్య భవనంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతుల ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల మహిళా రైతు ఉత్పత్తిదారుల చైర్మన్.గా లక్ష్మి (చింతపట్ల) వైస్ చైర్మన్ గా పద్మ (గున్గల్) లను ఎన్నికతో పాటు 9 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీడీవో రాధా రాణి, డీపీఎం నరసింహ, ఏపీఎంలు శ్రీనివాస్, రవీందర్ మాట్లాడారు. మండలంలో 50 మహిళా రైతు సంఘాలు ఉన్నాయని గ్రామాలలోని మహిళా సంఘాలలోని మహిళలను రైతుల ఉత్పత్తిదారుల సంఘం పేరుతో 15 మంది మహిళా సభ్యులతో ఈ సంఘాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో దాదాపు 750 మంది ఉన్నారని చెప్పారు. అందరి సమన్వయంతో మహిళా రైతుల ఉత్పత్తి దారుల సంఘాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. రైతుల తాము పండించిన ఉత్పత్తులకు మెరుగైన లాభం పొందేలా నేరుగా మార్కెట్లో విక్రయించుకోవచ్చని అన్నారు. ఇందులో దళారుల ప్రమేయం ఉండదన్నారు. ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నదే మహిళా రైతు ఉత్పత్తిదారుల ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం మహిళా రైతులకు హార్టి కల్చర్ ద్వారా సబ్సిడీ కింద విత్తనాలు పంపిణీ చేశారు. సమావేశానికి హాజరు కాని వారికి అనంతరం విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు ప్రేమలత, సీసీలు గణేష్, రాజు, పీజీ గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో పందుల బెడతను అరికట్టాలి

**ఎంపీడీవో సీతారామమ్మకి వినతి పత్రం అందజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు.**



**తలకొండపల్లి,జూన్15 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలం కేంద్రంలో పందుల బెడతతో ప్రజలు అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమవారం తలకొండపల్లి ఎంపిడీఓ సితారావమ్మకు వినతిపత్రం అందజేసినారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...పలుమార్లు పందుల పెంపకం చేస్తున్నటువంటి ఎరుకల కుటుంబీకులకు చెప్పిన పట్టించుకోకపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.పందుల బెడత నుంచి తలకొండపల్లి గ్రామ ప్రజలకు విష జ్వరాలు సోకకుండా అరికట్టాలని ఎంపీడీవోకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.మండల కేంద్రంలో సుమారుగా వందల సంఖ్యలో ఉన్న పందులను నియంత్రించాలని పందులు పెంపకం చేస్తున్నటువంటి వారికి వెంటనే తలకొండపల్లి గ్రామానికి దూరంలో పందుల షెడ్డులు వేసి వారి సొంత పొలాలలో ఆరుబయటకి తీసుకువెళ్లాలని తలకొండపల్లి గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు.ఈ వర్షాకాలంలో పందులతో విష జ్వరాలు,మెదడు వ్యాప్ రోగాలు,ఎబోలా వైరస్,లాంటి కొత్తగా పుట్టుకొస్తాయని వీటిని వీలైనంత తొందరలో అరికట్టకపోతే విష జ్వరాలకు గురవుతారని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తలకొండపల్లి మధ్యలో పందులు తిరగడం వలన దుర్వాసన రావడం జరుగుతుందని,పందుల పెంపకం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అవాంఛ నరసింహ రాజు రెడ్డి,పుట్ట పాండు,తుమ్మ నరసింహ,తిరుపతయ్య,మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,కటిక వెంకటేష్,పురుషోత్తం,పోతుగంటి సురేష్,బైండ్ల శేఖర్,పోతుగంటి మహేష్,పోతుగంటి కృష్ణ,సుదర్శన్,పోతుగంటి ఉపేందర్,రమేష్శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది
విద్యార్థులకు పుస్తకాల పంపిణీ
తోలుకట్ట సర్పంచ్ మొంద్ర రజిత రవీందర్ యాదవ్



**మొయినాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని తోలుకట్ట గ్రామ సర్పంచ్ మొంద్ర రజిత రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆమె విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుని తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిబిసి, నజరీన్ గ్రామర్ హై స్కూల్‌లో పోలీసుల జోక్యం సరికాదు

జాబ్ ఎల్ రెడ్డిపై నమోదైన ఫోర్జరీ కేసు కథేంటి?
జాబ్ ఎల్. రెడ్డికి బీబీసీతో ఎలాంటి సంబంధం లేదు
మీడియా సమావేశంలో బిబిసి బోర్డు ప్రధాన కార్యదర్శి సామ్యూల్ బోర్గా, అడ్మినిస్ట్రేషన్ సభ్యుడు సెబాస్టిన్





**మేడ్చల్, జూన్ 15 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని భారత్ బైబిల్ కాలేజ్, నజరీన్ గ్రామర్ హై స్కూల్ వివాదం రోజుకో మలుపు తిరుగుతుంది. పాఠశాల పునఃప్రారంభం రోజుననే వివాదం చెలరేగింది. బిబిసి కళాశాల గేటు వద్దకు మేడ్చల్ పోలీసు సిబ్బంది రావడం తాళాలు తెరవాలని అక్కడున్న సెక్యూరిటీ సిబ్బందికి హుకుం జారీ చేసినట్లు శామ్యూల్ బూర్గా మీడియాకు ఇచ్చిన పలు వీడియో ఫుటేజీల్లో స్పష్టమవుతుంది. ఇదే విషయమై సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి బిబిసి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సెబాస్టియన్ మాట్లాడుతూ జాబ్ ఎల్ రెడ్డి రాజకీయ నాయకులు, పోలీసుల అండదండలతో క్యాంపస్ లో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సంస్థ నుండి ఏడుగురు బోర్డు సభ్యుల అంగీకారంతో తీర్మానం చేసి తొలగించబడిన మాజీ సభ్యుడు జోబి ఎల్. రెడ్డి కాలేజీ ఆస్తులను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని బోర్డు సభ్యులు, యాజమాన్యం మీడియా సమావేశంలో వెల్లడించారు. జాబ్ ఎల్ రెడ్డిపై ఫోర్జరీ, చీటింగ్ ఆరోపణలతో మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయని యాజమాన్యం పేర్కొంది. ఈ వ్యవహారం వెనుక ఓ అధికార పార్టీ మంత్రి, ఓ ఎమ్మెల్యే ప్రమేయం ఉందని, వారి ఒత్తిడితోనే స్థానిక పోలీసు సిబ్బంది జాబ్ ఎల్ రెడ్డికి సహకరిస్తూ జాబ్ ఎల్ రెడ్డిని పోలీసులు పొజిషన్ లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని బిబిసి ప్రతినిధుల బృందం ఆరోపించింది భారత్ బైబిల్ కాలేజ్ గత 56 సంవత్సరాలుగా విద్యా సేవలు అందిస్తోందని యాజమాన్యం తెలిపింది. ఇప్పటివరకు 3,670 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించారని, పేద పిల్లల కోసం నాజారెన్ గ్రామర్ స్కూల్‌ను కూడా నిర్వహిస్తున్నామని పేర్కొంది. జాబ్ ఎల్ రెడ్డిపై గత సంవత్సరం జూలైలో ఫోర్జరీ కేసు నమోదు అయినా ఇంతవరకు అతనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాలేజీ సిబ్బందిని భయాందోళనలకు గురిచేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం, పోలీసు శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని బీబీసీ యాజమాన్యం డిమాండ్ చేసింది.

# తాడుబందు వీరాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.43.06 లక్షలు



**బోయిన్ పల్లి, జూన్ 15.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లోని శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానంలో రెండు నెలల 15 రోజుల వ్యవధికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ. నరేందర్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీదేవి, పోలీసు శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో నోట్ల రూపంలో రూ. 40,01,740, నాణేల రూపంలో రూ. 3,04,401 లభించగా మొత్తం హుండీ ఆదాయం రూ. 43,06,141గా నమోదైంది. అదనంగా విదేశీ కరెన్సీ రూపంలో 11 అమెరికన్ డాలర్లు లభించాయి.ఈ హుండీ లెక్కింపులో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు, దాతలు పాల్గొన్నారు.

# ఆఫర్ పేరుతో.. అదనపు వసూళ్లు!

- డైమండ్ మెంబర్‌షిప్ మాయాజాలం?
- మోర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:
- పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్






**చేవెళ్ల, జూన్ 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కొత్తగా ప్రారంభించిన మోర్ షాపింగ్ మాల్‌లో డైమండ్ మెంబర్‌షిప్ పేరుతో వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రారంభం సందర్భంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు షాపింగ్‌కు వచ్చారని, వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే బిల్లుల్లో మెంబర్‌షిప్ చార్జీలు జోడించి డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. కొందరు వినియోగదారులు బిల్లులు పరిశీలించగా 'మోర్ ప్లేస్ డైమండ్ సబ్‌స్క్రిప్షన్' పేరుతో రూ. 234 అదనంగా వసూలు చేసినట్లు గుర్తించారని తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించిన వినియోగదారులతో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రాజేష్ పేర్కొన్నారు. కస్టమర్లకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మెంబర్‌షిప్ పేరుతో వసూళ్లు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను అరికట్టాలని, మోర్ యాజమాన్యంపై వినియోగదారుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలి

బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
లక్ష్మి గూడ, హౌసింగ్ బోర్డ్,బృందావన్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాటేదాన్ డివిజన్ లోని లక్ష్మీగూడా, హౌసింగ్ బోర్డు, బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలోని సమస్యలపై రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం బస్తీ లోని నాయకులతో కలిసి పర్యటిస్తూ భూగర్భం డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్లు, నూతన సిసి రోడ్ మరియు ప్యాచ్ వర్క్, ఎలక్ట్రిక్ కేబుల్ నూతన పోల్స్, లైట్ ఫిట్టింగ్స్ లైన్ సమస్యలపై బస్తి వాసుల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సమస్యలపై అధికారితో మాట్లాడడం జరిగిందని, డ్రైనేజ్ వ్యవస్థ పనులు వీలైనంత తొందరగా నూతన సిసి రోడ్ పనులు ప్రారంభం అవుతావని అదేవిధంగా మాన్యువల్ కవర్స్ డామేజ్ పైప్ లైన్స్ పనులు పై దృష్టి సాదించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్, కాలనీ ప్రెసిడెంట్ అడికె శివ, మన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, అరుణ్ రాజ్, రాధాకృష్ణ, కృష్ణ, పవన్, మధుకర్, ఆనంద్, వినోద్ శర్మ, లల్లి సింగ్, అశోక్, రాజేష్, రాహుల్ సింగ్, ఠాగూర్, నారాయణరావు, సత్యం, నిర్మల్, కిరణ్, శివ, చరణ్, కృష్ణ, మూర్తి, భీమ్రావు, విట్టల్ చారి, నరేందర్,పార్వతమ్మ, కవిత, రేణుక, లక్ష్మి, నిషా, రుక్మిణి, సుమలత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు జాడుకట్టలు ఇవ్వని అధికారులు

మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి
జిహెచ్ఎంసి కార్మికుల సమస్యల పరిష్కరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా





**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్ పూర్ లో జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ముందు సోమవారం రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన ధర్నాకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ధర్నా అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 5 నెలల నుండి పనిముట్లు ఇవ్వకుండా అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కార్మికులు వారు సొంతంగా డబ్బులు పెట్టుకుని జాడుకట్టలు కొనుకొచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులు చూసు చూడనట్లు వివరిస్తున్నారు. ఐదు నెలలకు కార్మికులకు రెండు చీపురు కట్టలు ఇవ్వడం జరిగింది. అవి కూడా చీపురు కట్టలు ఇచ్చినటువంటివి ముక్కిపోయి ఉన్నటువంటి జాడుకట్టలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వస్తున్న వర్షాకాలం రోడ్డు పక్కల ఉన్నటువంటి చెట్లను, మోరి లో ఉన్నటువంటి మట్టిని తీయాలంటే పారలు ఇతర పనిముట్లు ఇవ్వకుండా కార్మికులను విధులు నిర్వహించాలని చెప్పడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు వారం రోజులలో పనిముట్లు చీపురు కట్టలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోకుంటే వారం రోజుల తర్వాత కార్మికులు అందరు విధులు బహిష్కరించి కార్యాలయం ముందే ధర్నా నిర్వహిస్తామని కమిషనర్ కు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నర్సింగ్ రావు, అండాలు, నిర్మల, భారతమ్మ, యాదమ్మ, శాంతమ్మ, వెంకటమ్మ, చెన్నమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

------కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్




**శామీర్ పేట్, జూన్ 15,(ప్రజాజ్యోతి)** ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలనీ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్ అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ ఉద్దెమర్రి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పెద్దిరెడ్డి శ్రీలత, రాజీగళ్ల లతా, విద్యాకమిటి చైర్మన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.